నీలిరంగు నక్క

అనగనగా ఒక నక్క ఆకలితో, తినడానికి ఏమైనా దొరుకుతుందా! అని ఒక నగరంలోకి వచ్చింది. అక్కడ ఉన్న కుక్కలు నక్కను చూసి మోరిగాయి.

ఆ నక్క భయపడి వేగంగా పరుగెత్తింది.ఒక ఇంటిలోకి వెళ్ళింది.ఆ ఇంటిలో ఒక పెద్ద టబ్బులో నీలి రంగు వేసి ఉంది.నక్క వెళ్లి అందులో పడింది.

నక్క ఆ టబ్బు నుండి బయటికి వచ్చి, అడవిలోకి తిరిగి వెళ్ళింది. అన్ని జంతువులు నక్కను చూసి భయపడ్డాయి.

నక్క ఒక ఆలోచన చేసింది. ఆ జంతువులతో- "నేను దేవదూతను, మీకు రాజుగా నన్ను ఆ దేవుడు ఇక్కడికి పంపాడు" అని అన్నది. నక్క మాటలను నమ్మి అన్ని జంతువులు నక్కను వారి రాజుగా చూడసాగాయి.

ఒక రోజు ఆ నక్క రాజు సభలో ఉండగా,అడవిలోని నక్క అరుపులను విన్నాడు. వెంటనే సంతోషం ఆపుకోలేక తాను కూడా అలానే అరిచాడు.అప్పుడు జంతువులన్నీ అది రాజు కాదు నక్క అని తెలుసుకున్నాయి. అవి చాలా కోపం వచ్చాయి.వెంటనే నక్క అక్కడి నుండి పారిపోయింది.

www.msbadi.com

LIVEWORKSHEETS